పన్ను తగ్గింపు మధ్య తరగతికి ఉపశమనం

ఎంపీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణాగౌడ్

మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 2: వేతన జీవులను సంతోష పరుస్తూ కొత్త పన్ను విధానంలో చెల్లించాల్సిన పన్ను తగ్గేలా శ్లాబులను సవరించడం మధ్య తరగతికి పెద్ద ఉపశమనమని తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం నాయకులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎంపీ డీకే.అరుణను టీజీవో సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణాగౌడ్ ఆధ్వర్యంలో పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ సందర్భంగా రామకృష్ణాగౌడ్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వ బడ్జెట్‌లో ఉద్యోగుల వ్యక్తిగత శ్లాబ్‌లను రూ.5లక్షల నుంచి రూ.16లక్షల వరకు ఎలాంటి ట్యాక్స్ లేకుండా పెంచాలని ఎంపీ డీకే.అరుణను ఉద్యోగుల పక్షాన గతంలో కోరినట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి ఉద్యోగుల వ్యక్తిగత ఇన్‌కమ్‌ట్యాక్స్ శ్లాబ్‌రేట్స్‌ను సవరించేలా ఎంపీ కృషి చేశారని కొనియాడారు. వ్యక్తిగత అదాయపు పన్ను శ్లాబ్‌ను రూ.5లక్షల నుంచి రూ.12లక్షలకు పెంచినందుకు సంతోషం వ్యక్తం చేశారు. ప్రస్తుత తరుణంలో అన్ని వస్తువులు, సేవల ధరలు పెరుగుతున్న నేపథ్యంలో పన్ను మినహాయింపు మొత్తాన్ని పెంచితే బాగుంటుందనే వారి ఆకాంక్షలను నిజం చేశారని కొనియాడారు. కార్యక్రమంలో టీజీవో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు విజయ్‌కుమార్, వరప్రసాద్, టీజీవో అసోసియేట్ అధ్యక్షుడు రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీనుగౌడ్, కోశాధికారి టైటస్‌పాల్, పబ్లిసిటీ సెక్రటరీ జగదీశ్‌కుమార్, నరేశ్, కిరణ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మరికల్, ఫిబ్రవరి 2 : మండలంలోని కన్మనూర్ గ్రామంలో 1998-99లో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం ఆత్మయ సమ్మేళానాన్ని నిర్వహించారు. దాదాపు 25 ఎళ్ల తర్వాత కలుసుకొని పాఠశాలలో చిన్ననాటి మధురస్మృతులను నెమరువేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన అప్పటి ఉపాధ్యాయులను సన్మానించారు. అనంతరం ప్రాథమిక, ఉన్నత పాఠశాలలో తమ బ్యాచ్‌కు గుర్తుగా వసంత పంచమీ సందర్భంగా చదువుల తల్లీ సరస్వతి దేవి విగ్రహాలను ప్రతిష్ఠించారు. కార్యక్రమంలో రవీందర్, శ్రీనివాస్ గౌడ్, మల్లేశ్, దీప్లా, రమేశ్, రాజేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 2: మండల కేంద్రంతోపాటు నియోజకవర్గ కేంద్రంలో సోమవారం నిర్వహించతల పెట్టిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మాడెమోని నర్సింహులు, మాజీ జెడ్పీటీసీ రవీందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ శీనయ్య, పార్టీ ప్రధాన కార్యదర్శి కరణం ప్రతాప్ తెలిపారు. ఉదయం 9గంటలకు మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో భారీ కేక్ కటింగ్ ఉంటుందని తెలిపారు. అనంతరం దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయనున్నట్లు వివరించారు. 11గంటలకు జడ్చర్లలోని ప్రేమ్ రంగా గార్డెన్‌లో మెగా రక్తదాన శిబిరం ఉంటుందని తెలిపారు. మండలంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు

నవాబ్‌పేట మార్కెట్‌కు భారీగా వేరుశనగ

నవాబ్‌పేట మార్కెట్‌కు వచ్చిన వేరుశనగ ధాన్యం

నవాబ్‌పేట, ఫిబ్రవరి 2: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు ఆదివారం వేరుశనగ భారీగా వచ్చింది. ఒక్కరోజే మార్కెట్ యార్డుకు రైతులు 6,599 వేరుశనగ బస్తాల ధాన్యం తీసుకొచ్చినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలిపారు. క్వింటాకు గరిష్ఠంగా రూ.5782 ధర లభించినట్లు తెలిపారు. కనిష్ఠంగా క్వింటాకు రూ.4,538 ధర పలికినట్లు పేర్కొన్నారు. కందులు క్వింటాకు గరిష్ఠంగా రూ.6,890 ధర లభించినట్లు పేర్కొన్నారు. సమ యానికి టెండర్లు వేసి కొనుగోలు చేసినట్లు తెలిపారు.

5న దేశవ్యాప్తంగా ఆందోళనలు

పాలమూరు, ఫిబ్రవరి 2: కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 5వ తేదీన దేశవ్యాప్తంగా ఆందోళనలు చేపట్టనున్నట్లు సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి కురుమూర్తి పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ కార్మిక రైతు, వ్యవసాయ కూలీ, ప్రజావ్యతిరేక బడ్జెట్‌గా అభివర్ణిస్తూ, కేంద్రం తీసుకొచ్చిన నాలుగు కార్మిక చట్టాలు, వ్యవసాయ, ఉపాధి హామీకి బడ్జెట్‌ను తగ్గించడాన్ని వ్యతిరేకిస్తూ, రైతులకు గిట్టుబాటు ధర కల్పిస్తూ కార్పొరేట్‌కు అనుకూలంగా చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా, జిల్లా కేంద్రంలో ఈ నెల 5వ తేదీన ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. అందుకు కార్మికులు, కర్షకులు, వ్యవసాయ కూలీలు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరుకావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గాలన్న, సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్, జిల్లా నాయకులు రాజ్‌కుమార్, ప్లంబర్ యూనియన్ జిల్లా కార్యదర్శి ముక్తార్‌ఖాన్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భక్త మాల్లారెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ వార్షికోత్సంలో పాలమూరు రెడ్డి సేవాసమితి సభ్యులు

బీఎంఆర్ జీఎఫ్ వార్షికోత్సవంలో పాల్గొన్న పాలమూరు రెడ్డి సేవాసమితి సభ్యులు

మహబూబ్‌నగర్ అర్బన్, ఫిబ్రవరి 2: భక్త మాల్లా రెడ్డి గ్లోబల్ ఫౌండేషన్ 8వ వార్షికోత్సవం సందర్భంగా తిరుపతిలోని ఆర్ ఓఆర్ కన్వెన్షన్ హాల్‌లో ఆదివారం నిర్వహించిన రెడ్డి అనుబంధ మహోత్సవంలో పాల్గొన్న అధ్యక్షులు సుమతిరెడ్డిని పాలమూరు రెడ్డి సేవాసమితి ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి వేపూరు రాజేందర్ రెడ్డి, ఉపాధ్యక్షుడు వెంకట్రామి రెడ్డి, ప్రచార కార్యదర్శి సురేందర్ రెడ్డి, మహిళలు వరలక్ష్మి, శశికళ, ఉమాదేవి తదితరులు అభినందనలు తెలిపారు.

పాలమూరు నుంచే హక్కుల సాధనకు ఆర్టిజన్ల ఉద్యమం..!

- నేటి నుంచి 13వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్త కన్వర్షన్ యాత్ర
- టీవీఎస్-జేఎసీ ఆధ్వర్యంలో ఈ నెల 20 చలో విద్యుత్ సౌధ

మహబూబ్‌నగర్ విద్యుత్తు భవన్ ఎదుట రిలే నిరాహార దీక్షా శిబిరంలో ఆర్టిజన్లు

మహబూ బ్‌నగర్ మున్సిపాలిటీ, ఫిబ్రవరి 2 : విద్యుత్‌శాఖలో కీలక విధులు నిర్వహిస్తున్న ఆర్టీజన్లు (విద్యుత్ ఉప కేంద్రాల నిర్వాహకులు) మూకుమ్మడి పోరుకు సిద్ధమయ్యారు. ఏండ్ల నుంచి విధులు నిర్వహిస్తున్నా.. తగిన గుర్తింపు లేదంటూ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమస్యలు పరిష్కరించాలంటూ యాజమాన్యానికి ఎన్నిమార్లు నివేదించినా స్పందించిన దాఖలాలు లేవని పేర్కొంటున్నారు. డిమాండ్ల సాధనకు గత నెలలో ఉమ్మడి జిల్లావ్యాప్తంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. ఒకే సంస్థలో రెండు రకాల సర్వీస్ రూల్స్ ఉండడం సరైంది కాదని, దీన్ని వెంటనే మార్చాలని డిమాండ్ చేస్తున్నారు. సబ్‌స్టే షన్ల సంఖ్య పెంచుతున్నా.. ఉద్యోగుల సంఖ్య మాత్రం పెరగడం లేదంటున్నారు. ఉన్న ఉద్యోగుల మీద పనిభారం పడుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్క్‌నామ్స్ కూడా అమలు చేసే పరిస్థితి లేదని వాపోతున్నారు. సంస్థ అభివృద్ధితోపాటు కార్మికులు-ఉద్యోగులు అభివృద్ధి చెందాలంటే ఆర్టిజన్స్‌కి విద్యార్హతలను బట్టి వెంటనే కన్వర్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

పాలమూరు నుంచే కన్వర్షన్ యాత్ర..

సోమవారం నుంచి 13వ తేదీ వరకు రాష్ట్ర జేఏసీ నాయకుల కన్వర్షన్ యాత్రను ఉమ్మడి పాలమూరులోని మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రం నుంచే ప్రారంభించనున్నారు. కార్యక్రమానికి రాష్ట్ర కమిటీ చైర్మన్ ఈశ్వర్‌రావు, కన్వీనర్ వాజీర్, కమిటీ సభ్యులు హాజరు కానున్నారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల పర్యటన తర్వాత ఈ నెల 20వ తేదీన ఉదయం 11గంటలకు చలో విద్యుత్ సౌధ కార్యక్రమం చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

పనిభారంతో ఇబ్బందులు..

నిబంధన ప్రకారం ఒక్కో విద్యుత్ ఉప కేంద్రానికి నలుగురు ఆర్టిజన్లు, ఒక నైట్ వాచ్‌మెన్ ఉండాలి, కానీ చాలా ఉప కేంద్రాల్లో నలుగురికి బదులు ఇద్దరు, ముగ్గురు మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. కొన్ని ఉప కేంద్రాల్లో జేఎల్ఎంతోపాటు మరొక అపరేటర్ మాత్రమే విధుల్లో ఉంటున్నారు. అనేక చోట్లా ఖాళీలు ఉన్నాయి. నలుగురు చేసే పనిని ఇద్దరు, ముగ్గురు చేయడం వలన మాన సికంగా, శారీరకంగా అలసటకు గురవుతున్నామని ఆర్టిజన్లు పేర్కొంటున్నారు. విద్యార్హత ఆధారంగా పదోన్నతులు కల్పించాలని పేర్కొంటున్నారు. ఆర్టిజన్ల గోడు, గోస వారి మాటల్లోనే..

మా సమస్యలు పట్టించుకోవడం లేదు..

ఆర్టిజన్ల పట్ల యాజమాన్యానికి ఇంత నిర్లక్ష్యం ఎందుకు..? పని చేయించటానికి ఉన్న శ్రద్ధ.. ఇంక్రిమెంట్లు ఇప్పించడంలో ఎందుకు అధికారులు మాపట్ల శ్రద్ధ తీసు కోవడం లేదు. అగ్రిమెంట్ ప్రకారం కార్మికులందరినీ సంస్థలో విలీనం (కన్వర్షన్) చేయాలి, సమస్యలు పరిష్కరించాలి.

- బండారి రాములు, తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ జేఏసీ జిల్లా కన్వీనర్, మహబూబ్‌నగర్

విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలి

రాష్ట్రవ్యాప్తంగా ఆర్టిజన్స్‌ను విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలి. కన్వర్షన్ చేయటం వల్ల విద్యుత్తు సంస్థలపై ఏం అంత పెద్దగా ఆర్థిక భారం పడదు. స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఆర్టిజన్‌కి ఇంక్రిమెంటు, గ్రేడ్ ప్రమోషన్ కూడా ఇవ్వాలి. తెలంగాణ ఇంక్రిమెంట్స్, గ్రేడ్ ఛేంజ్ ఇంక్రిమెంట్లతో సహా 16 నెలల ఎరియర్స్ కూడా ఇవ్వాల్సిందే.

- శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్-జేఏసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ

ఐక్యపోరాటాలతోనే హక్కుల సాధన

సామరస్యపూర్వకంగా అనేక మార్లు యాజమాన్యానికి వినతులు సమర్పించాం. స్పందన రాక పోవడంతో తమ డిమాండ్ల సాధనలో భాగంగా విడతల వారీగా పోరాటాలకు కార్యచరణ ప్రకటించి ముందుకు సాగుతున్నాం. మా ప్రధాన డిమాండ్ కన్వర్షన్. ఎవరు ఎన్ని రకాలుగా అడ్డుపడినా ఫలితం వచ్చే వరకూ ఐక్యంగా పోరాడతాం.. కన్వర్షన్ సాధిస్తాం.

-డి.రమేశ్, తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్-జేఏసీ జిల్లా చైర్మన్.

విద్యుత్ సంస్థకు గుండెకాయ..

ఆర్టిజన్లు విద్యుత్ సంస్థలకు గుండెకాయ లాంటి వారు. ప్రభుత్వ పథకాలను విని యోగదారులకు అందించటంలో ఆర్టిజన్లదే కీలకపాత్ర. సంస్థ కోసం ప్రాణాలు కోల్పోతున్నది కూడా ఎక్కువగా ఆర్టిజన్ కార్మికులే అన్న విషయాన్ని గుర్తించాలి. విద్యార్హతను బట్టి పోస్టు ఇవ్వాలి.

-జి.మహేశ్, హన్వాడ మండల జేఏసీ నాయకులు.

రోడ్డు భద్రతలను పాటించాలి

మరికల్, ఫిబ్రవరి 2 : రోడ్డు భద్రతలను వాహనదారులు పాటించాలని మరికల్ హెడ్ కానిస్టేబుల్ రియాజ్ హుసేన్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేశారు. హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనదారులు వాహనాలు నడుపరాదని, మద్యం తాగి వాహనం నడుపరాదని సూచించారు. కార్యక్రమంలో పోలీసులు దినేశ్, బీమ్లానాయక్, రమేశ్ నాయక్, లక్ష్మణ్, సురేశ్‌బాబు పాల్గొన్నారు.

లక్ష డప్పులమోత విజయవంతం చేద్దాం

బాలానగర్, ఫిబ్రవరి 2: ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించ తల పెట్టిన వేల గొంతులు.. లక్ష డప్పులమోత కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని ఎమ్మార్పీఎస్ బాలానగర్ మండ లాధ్యక్షుడు శేఖర్ అన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి ఆదివారం బాలానగర్‌లో గోడపత్రికలను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వేపూరి నర్సింహులు, జగన్, యాదయ్య, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

నవాబ్‌పేట మండలంలో..

నవాబ్‌పేట, ఫిబ్రవరి 2: ఎస్సీ వర్గీకరణ సాధనకు ఈనెల 7వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించ తల పెట్టిన లక్షల డప్పులు.. వేలగొంతులకు కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆదివారం మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. కార్యక్రమానికి మాదిగ కులస్తులు భారీగా తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శీనయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు శాంతయ్య, ఆనంద్, బాలయ్య, నర్సింహులు, శంకర్, కృష్ణయ్య, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ పోస్టర్ ఆవిష్కరణ

హన్వాడ, ఫిబ్రవరి 2: మందకృష్ణ మాదిగ ఈనెల 7న హైదరాబాద్‌లో నిర్వహించనున్న లక్ష డప్పులు వేల గొంతుకల వాల్ పోస్టర్‌ను ఆదివారం మండలంలోని ఇబ్రహీంబాద్, హన్వాడలో దళిత సంఘాల నాయకులు ఆవిష్కరించారు. దళితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జంబులయ్య, కిరణ్, నరేందర్, రాములు, బాలకిష్టయ్య, యాదయ్య, చెన్నయ్య, బాలరాజు, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ విడుదల

మాగనూర్, ఫిబ్రవరి 2: ఫిబ్రవరి 7న హైదరాబాద్‌లో నిర్వహించే లక్ష డబ్బులు వేల గొంతుల కార్యక్రమం వాల్ పోస్టర్‌ను ఎమ్మార్పీఎస్ నాయకులు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం ఎదుట ఆదివారం విడదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు మాట్లాడుతూ.. లక్ష డబ్బులు.. వేయి గొంతుల కార్యక్రమానికి మాదిగలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ ఆవరణలో యాదవ భవనం నిర్మించొద్దు

హన్వాడ, ఫిబ్రవరి 2: మండలంలోని టంకర శివాలయం ఆవరణలో యాదవ భవనం నిర్మించొద్దని గ్రామ యువకులు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఆలయ ఆవరణలో హరితహారం మొక్కలను నరికి అదే స్థలంలో యాదవ భవన నిర్మించడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యాదవ భవనం అక్రమంగా నిర్మించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రయత్నం చేస్తున్నారు. వారిపై నేడు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని పలువురు తెలిపారు. వెంటనే మండల అధికారులు ఆలయ ఆవరణలో భవనం నిర్మించకుండా ఆపాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఆన్‌లైన్‌లో పెట్టుబడులు పెట్టరాదు

ఎస్పీ యోగేశ్‌గౌతమ్

నారాయణపేట, ఫిబ్రవరి 2 : అధిక లాభాలకు ఆశపడి, సోషల్ మీడియాలో యాడ్స్ చూసి ఆన్ లైన్‌లో పెట్టుబడి పెట్టి మోసపోరాదని ఎస్పీ యోగేశ్‌గౌతమ్ తెలిపారు. ఆదివారం ఆయన ఎస్పీ కార్యాలయంలో మాట్లాడుతూ ఎవ రైతో కొత్త వ్యక్తులు క్యూఆర్ కోడ్ పంపించి దాన్ని స్కాన్ చేస్తే డబ్బులు వస్తాయని చెబితే నమ్మరాదని అది సైబర్ మోసమని గ్రహించాలన్నారు. ఆన్ లైన్ లోన్ యాప్‌లను ఫోన్‌లో డౌన్‌లోడ్ చేస్తే పూర్తి సమాచారం యాప్ వారు అనుమతి లేకుండా తీసుకుంటలన్నారు. లోన్ యాప్స్ నిర్వాహకుల వేధింపులకు, సైబర్ నేరాలకు గురైతే 1930 లేదా డయల్ 100కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.

బహుమతుల ప్రదానం

ప్రతిభావంతులకు మెమెంటోలను అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

జడ్చర్ల, ఫిబ్రవరి 2: జడ్చర్లలోని ఆర్‌కే ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే పోటీలు నిర్వహించారు. ఈ కరాటే పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచిన విద్యార్థులకు జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్ బహుమతులతోపాటు మెమోంటోలను అందజేశారు. ఈ సందర్భంగా ఎర్రశేఖర్ మాట్లాడుతూ.. కరాటేను క్రీడల్లో బాగంగా తీసుకోవాలన్నారు. యువత శారీరక, మానసిక దృఢత్వాన్ని పెంపొందించే సాధనంగా క్రీడ నైపుణ్యం నాందిగా ముందుకు సాగాలన్నారు.

సాహిత్య, సాంస్కృతిక సంస్థ సేవలు అభినందనీయం

- ఓయూ తెలుగుశాఖ పూర్వ అధ్యక్షుడు కసిరెడ్డి వెంకట్‌రెడ్డి

పాలమూరు, ఫిబ్రవరి 2: సాహిత్య రంగంలో తెలంగాణ మహిళా సాహిత్య, సాంస్కృతిక సంస్థ సేవలు అభినందనీయమని ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ పూర్వ అధ్యక్షుడు ఆచార్య కసిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భారత్ సౌట్స్ గైడ్ భవనంలో తెలంగాణ మహిళా సాహిత్య సాంస్కృతిక సంస్థ 5వ వార్షికోత్సవాలకు ఆయన సభా అధ్యక్షుడిగా హాజరై మాట్లాడారు. పిల్లల చేత రామాయణ, భారత, భాగవతాలు చదివించాలన్నారు. నైతిక, మానవతా విలువలకు శతక ప్రక్రియ దోహదపడుతుందన్నారు. అదేవిధంగా జ్ఞానాన్ని అందించే వాణి కరుణ ఉండాలని, చక్కటి జ్ఞానాన్ని ప్రసాదించే సరస్వతి పుట్టిన రోజు వాణి శతకం ఆవిష్కరించడం సంతోషమన్నారు. మహిళా సాహిత్య, సాంస్కృతిక సంస్థ చేస్తున్న కృషిని కొనియాడారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆచార్య మానస చెన్నప్ప మాట్లాడుతూ.. వేదాలు, శాస్త్రాలు, కావ్యాలు వాణి కరుణతో ఆవిర్భావిస్తాయని, వాణి శతకం భక్తి ప్రపత్తులతో కూడుకొని ఉందన్నారు. అదేవిధంగా మాజీ జడ్పీ చైర్పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. 5ఏండ్లుగా చేస్తున్న సాహితీ సేవలను కొనియాడారు. ప్రముఖులు ఆ సంస్థ సేవలను చుక్కాయపల్లి శ్రీదేవి, పొద్దుటూరి ఎల్లారెడ్డి, గంటా మనోహర్‌రెడ్డి కొనియాడారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షురాలు రావూరి వనజ, నలగోటు నర్సింహారెడ్డి, సంస్థ ప్రధాన కార్యదర్శి శాంతారెడ్డి, శ్రీలక్ష్మి, పురుషోత్తంరెడ్డి, శివార్చక విజయ్‌కుమార్, రావూరి సూర్యనారాయణ, రావూరి కృష్ణ, కవులు పాల్గొన్నారు.

వాణి శతకాన్ని ఆవిష్కరిస్తున్న కసిరెడ్డి వెంకటరెడ్డి

ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లాలి

నారాయణపేటటౌన్, ఫిబ్రవరి 2 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్లాలని సీఐ శివ శంకర్ అన్నారు. ఆదివారం జిల్లాలో 22వ సంవత్సరం పూసల్ పహాడ్ ట్యాలెంట్ టెస్ట్‌ను నిర్వహించారు. జిల్లాలోని 40 పరీక్షా కేంద్రాల్లో నిర్వాహకులు ఈ పరీక్షను ఏర్పాటు చేశారు. పట్టణంలోని ఓ పరీక్షా కేంద్రంలో ఎంతోమంది బాలాజీ, బాలకిష్టప్పలతో కలిసి ట్యాలెంట్ టెస్ట్‌ను సీఐ ప్రారంభించారు. పట్టణంలో ఏర్పాటు చేసిన వివిధ పరీక్షా కేంద్రాల్లో మొత్తం 808 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. కార్యక్రమంలో పారిజాత, బాలరాజ్, దూసి సీతారాములు, కనకప్ప, శ్రీనివాస్‌రెడ్డి, రాజేష్, అపర్ణ, మౌని, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పుసల్‌పాడ్ టాలెంట్ టెస్టుకు స్పందన

మరికల్, ఫిబ్రవరి 2 : మరికల్ మండలంలో ఆదివారం నిర్వహించిన పుసల్ పాడ్ టాలెంట్ టెస్టుకు మంచి స్పందన లభించింది. మండలంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో ఆదివారం పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు నిర్వహించిన పరీక్షకు 346 మంది విద్యార్థులు హాజరైనట్లు నిర్వాహకులు తెలిపారు. జిల్లా, మండల స్థాయిల్లో విద్యార్థులకు బహుమతులు అందజేస్తారు.

పశ్నపత్రాన్ని విడుదల చేస్తున్న సీఐ

పరీక్ష రాస్తున్న విద్యార్థులు

ప్రజల భద్రత మా మొదటి ప్రాధాన్యత

- అదనపు ఎస్పీ రాములు
- దివిటిపల్లిలో కమ్యూనిటీ కాంటాక్టు
- ఇంటింటికెళ్లి పోలీసుల విస్తృత తనిఖీలు

మహబూ బ్‌నగర్ , ఫిబ్రవరి 2: ప్రజల భద్రత మా మొదటి ప్రాధాన్యత, అనుమానాస్పద వ్యక్తులు, అక్రమ కార్యకలాపాలను గుర్తించేందుకు కమ్యూనిటీ కాంటాక్టు అని అదనపు ఎస్పీ రాములు పేర్కొన్నారు. దివిటిపల్లిలో డబుల్ బెడ్రూం వద్ద ఆదివారం ఉదయం పోలీసులు కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున వచ్చి ఇల్లిల్లు తనిఖీ చేశారు. ఎస్పీ జానకి ఆదేశాల మేరకు మహబూ బ్‌నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో కమ్యూనిటీ కాంటాక్టులో భాగంగా ఆదివారం ఉదయం 6గంటలకు దివిటిపల్లి డబుల్ బెడ్రూం కాలనీలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో విస్తృతంగా తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా తనిఖీలో సరైన పత్రాలు లేని 35 మోటార్ బైకులు, 9 ఆటో రిక్షాలు, 2 కార్లు అనుమానాస్పందంగా ఉండడంతో అవసరమైన ధ్రువీకరణ కోసం పోలీసులు నిలిపివేశారు. కాలనీలో నివాసం ఉండే అస్పష్టమైన వివరాలతో ఉన్న వ్యక్తులపై విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. అనుమానాస్పంద వ్యక్తులు, వాహనాల గురించి వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు , డీసీఆర్‌బీ డీఎస్పీ రమణారెడ్డి, రూరల్ సీఐ గాంధీనాయక్, ఎస్సై విజయ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలతో మాట్లాడుతున్న ఏఎస్పీ రాములు

షీల్డ్ కవర్ టెండర్ల ఆహ్వానం

పాలమూరు, ఫిబ్రవరి 5: మహబూ బ్‌నగర్ జిల్లాలోని 16 మండల ప్రజాపరిషత్‌లలో 2వ సాధారణ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలకు సంబంధించి బాలెట్ పేపర్లు ముద్రించేందుకు గతంలో ఈ పనిని చేపట్టిన అనుభవం కలిగిన అఫ్‌సెట్ ప్రింటింగ్ ప్రెస్ యాజమానుల నుంచి షీల్డ్ కవర్ టెండర్లను ఆహ్వానిస్తున్నట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు ఆదివారం ప్రకటనలో తెలిపారు. అందుకు సంబధించిన టెండర్ దరఖాస్తులు విడివిడిగా ఈనెల 4వ తేదీ నుంచి 8వ తేదీ మధ్యాహ్నం 2గంటల వరకు జిల్లా పరిషత్ కార్యాలయంలో పొందగలరని తెలిపారు. అదేవిధంగా షీల్డ్ కవర్ టెండర్ దాఖలుకు 8వతేదీ సాయంత్రం 5గంటలకు వరకు, షీల్డ్ కవర్ టెండర్ బాక్స్ తేదీ 11వతేదీ ఉదయం 11గంటల వరకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) చాంబర్‌లో తెరువనున్నట్లు తెలిపారు. కావున షీల్డ్ కవర్ దాఖలు చేసిన వారు హాజరుకావాలని సూచించారు. అదనపు సమాచారం కోసం జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సంప్రదించాలని తెలిపారు.

అంబులెన్స్‌లో గర్భిణి ప్రసవం

కృష్ణ, ఫిబ్రవరి 2: మండలంలోని గుడేబల్లూర్‌కు చ